# ఇల్లెందు గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం



వృద్ధురాలికి పథకాలు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

- డబ్బుల కోసం పార్టీ మారిన వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఇంటి ముందు అభివృద్ధి.. ఇంట్లో సంక్షేమ పథకాలు..
- నియోజకవర్గాన్ని రూ. వేల కోట్లతో అభివృద్ధి చేశా..
- బీఆర్ఎస్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉన్నది
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

ఇల్లెందు, నవంబర్ 15: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ఇంటి ముందు జరిగిన అభివృద్ధి, ఇంట్లో అందుతున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ ప్రజలను కోరారు. బుధవారం పట్టణంలోని 12, 13, 14, 15, 16వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోలోని అంశాలను క్షుణ్ణంగా వివరించి ఓటు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇల్లెందు పట్టణంలో దశాబ్దాలుగా పేరుకు పోయిన అనేక సమస్యలను సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో పరిష్కరించానన్నారు. రూ.వందల కోట్లతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానని, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కొందరు తమ స్వార్థ ప్రయోజనాలు, డబ్బుల కోసం పార్టీని వీడారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసమైతే పార్టీ మారితే ప్రజలు హర్షిస్తారు.. కానీ ఎన్నికల సమయంలో పార్టీ మారడానికి కారణం ఏంటో తెలుసుకోలేని స్థితిలో ప్రజలు లేరన్నారు. అలాంటి ద్రోహులకు రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పక్క రాష్ట్రాల్లోని ప్రజలు సీఎం కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటుంటే ఇక్కడి విపక్షాలకు అర్థం కావడంలేన్నారు. ఒక్క పట్టణ అభివృద్ధికి రూ.315.10కోట్లు, నియోజకవర్గంలో మొత్తం రూ.3002.19 కోట్లు అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలకు వెచ్చించామని గుర్తు చేశారు. ఈ నెల 30న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఇల్లెందులో గులాబీ జెండాను ఎగరేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

***రెండోసారి 20వేల మెజార్టీతో.. : వెంకట్‌గౌడ్***

నియోజకవర్గ ప్రజలు అందుకుంటున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల సాక్షిగా బానోత్ హరిప్రియను 20వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ నేత మడతా వెంకట్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నాయకత్వంలో రెండో సారీ హరిప్రియ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలంటే ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సైనికుల్లా కష్టపడాలని కోరారు.

***కాంగ్రెస్ జడ్పీటీసీ బీఆర్ఎస్‌లో చేరిక***

కాంగ్రెస్‌కు చెందిన కామేపల్లి జడ్పీటీసీ సభ్యుడు వెంకటప్రవీణ్ కుమార్‌నాయక్ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం వెంకట ప్రవీణకుమార్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న కాలంలో కాంగ్రెస్‌తో లంబాడాలకు ప్రమాదం పొంచి ఉందని, ఇల్లెందు నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన లంబాడాలను కాదని కోయ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. లంబాడా బిడ్డలకు రాజకీయ భవిష్యత్ ఉండాలంటే బానోత్ హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఇల్లెందుపై గులాబీ జెండ ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పార్టీ నాయకులు ఎస్ రంగనాథ్, నాదెండ్ల శ్రీనివాస రెడ్డి, పరుచూరి వెంకటేశ్వర్లు, జేకే శ్రీనివాస్, జీ రాజేశ్, ఎం మహేందర్, రవి, ప్రవీణ్, కిరణ్, రమేశ్, వీరస్వామి, రవిశంకర్, కే రాజు, జీ రమేశ్, ఎం శివకుమార్, బీ శ్రీను, మునాఫ్, కే నవాబ్, ధనలక్ష్మి, కే నాగేశ్వరరావు, కౌన్సిలర్లుఎస్ బిందు, సీ సుజాత, జీ రజిత, కే పద్మ, ఎస్ అనిత, ఆజాం, శారద, మాధవి పాల్గొన్నారు.



ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలు అందిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వెంకట్‌గౌడ్, నాయకులు

## ఇల్లెందు ఎన్నికల బరిలో 20మంది అభ్యర్థులు

ఇల్లెందు, నవంబర్ 15: ఈ నెల 30న జరగనున్న ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో 20మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఆర్వో కాశయ్య తెలిపారు. మొత్తం 34 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఈ నెల 13న జరిగిన పరిశీలనలో నాలుగు నామినేషన్లను అధికారులు తిరస్కరించగా 30 మంది అభ్యర్థులు మిగిలారు. బుధవారం 10 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాగా 20 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని పేర్కొన్నారు.

## గిరిజన బంజారాలను అణగదొక్కుతున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న జడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్

కారేపల్లి, నవంబర్ 15: గిరిజన బంజారాలను కాంగ్రెస్ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని కామేపల్లి జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని కొత్తలింగాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావుతో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్‌ను లంబాడీ కులస్తులకు రాకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి తాను టికెట్ ఆశిస్తే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి పార్టీని వీడిన కొరం కనకయ్యకు కేటాయించటం సిగ్గుచేటన్నారు. బంజారాలకు ద్రోహం చేసిన పొంగులేటికి కోరం కనకయ్యను ఓడించి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో నాయకులు తీర్థాల చిదంబరం, ఆంతోటి అచ్చయ్య, బోడేపూడి వీరప్రతాప్, కేలోత్ బాస్కర్, మోహన్, రాంబాబు, నర్సింహా, బట్టు శంకర్, చిన్న వెంకటేశ్వర్లు, రాకేశ్, మంగూనాయక్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కేవోసీని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

టేకులపల్లి, నవంబర్ 15: మండంలోని ఇల్లెందు సింగరేణి ఏరియా పరిధి కోయగూడెం ఓసీని సింగరేణి డైరెక్టర్ (పీపీ) జీ వెంకటేశ్వరరెడ్డి బుధవారం సందర్శించారు. ఓసీలోని పని స్థలాలు, వ్యూపాయింట్ సందర్శించి పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీఎం జాన్‌ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. యంత్రాల పని గంటలను పెంచాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఎటువంటి అవరోధాలు ఎదురవ్వ కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్యాన్ని అధికారులు, ఉద్యోగులు సమిష్టి కృషితో సాధించాలన్నారు. కార్యక్రమంలో జీఎం జాన్‌ఆనంద్, పీవో ప్రహ్లాద్, మేనేజర్ సత్యనారాయణరాజు, శివశంకర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీడీవో

ఇల్లెందు రూరల్, నవంబర్ 15: మండలంలోని సుభాష్‌నగర్ గ్రామ పంచాయతీ లలితాపురంలోని పోలింగ్‌స్టేషన్‌ను ఎంపీడీవో బాలరాజు సందర్శించి గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు పోలింగ్ స్టేషన్‌లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. టాయ్‌లెట్స్, మంచినీరు, విద్యుత్, మూడు చక్రాల సైకిల్ కోసం ర్యాంపు తదితర సదుపాయాలు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక..







గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియానాయక్, పార్టీలో చేరిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో హరిసింగ్‌నాయక్, శంభునిగూడెం గ్రామంలో..

టేకులపల్లి, నవంబర్ 15: మండలంలోని బద్దుతండా గ్రామ పంచాయతీ మద్దిరాలగుంపు గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 35మంది కుటుంబాలు బీఆర్ఎస్ మండల అభ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో చేరారు. వీరికి హరిప్రియ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ చేరామన్నారు. హరిప్రియ xమాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, పార్టీని నమ్ముకున్న వారి సమున్నత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతిఒక కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. అదేవిధంగా మొక్కంపాడు ఉప సర్పంచ్ మాలోత్ రాందాస్, వార్డు సభ్యుడు భూక్యా శుభాశ్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి ఇల్లెందు మార్కెట్ మాజీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, దళపతి శ్రీనివాసరాజు, మల్లయ్యా, దనసరి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ఈసం ఉపేందర్, రాంబాబు, కత్తుల సురేశ్, సమ్మయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి: బొమ్మనపల్లి గ్రామంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**బొమ్మనపల్లి, శంభునిగూడెంలో ప్రచారం..**

టేకులపల్లి, నవంబర్ 15: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ విజయం సాధించాలని బొమ్మనపల్లి, శంభునిగూడెంల గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.